నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
సోమవారం
01 , సెప్టెంబర్ , 2025


# బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం

**పాపన్నపేట:ఆగష్టు31:నవభూమి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అతని తల్లిపై అసభ్యపదజాలంతో దూషించిన రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను పాపన్నపేట పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ పాపన్నపేట మండల శాఖ అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి మాట్లాడుతూ.. బీహార్‌లో రాహుల్ గాంధీ చేస్తున్న యాత్రలో అసభ్యకర వాఖ్యలు చేయడం సబబు కాదన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో కీలకపాత్ర పోషిస్తున్న మోదీపై విమర్శలు చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు బికొండ రాములు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం నరేష్, సీనియర్ నాయకులు ఆకుల సుధాకర్, జి శంకరయ్య, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణరావు, నాగభూషణం, ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్, మల్లేశం కార్యదర్శులు నరసింహులు, మోహన్ రావు, పోచయ్య, నాగరాజు, సాయిబాబా, సత్యం, అనంతి, దుర్గయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వడ్ల బాగేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు జగదీష్ గౌడ్, శ్రావణ్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు ప్రకాష్ నాయక్ మండల కోశాధికారి చంద్రయ్య భూత అధ్యక్షులు శ్రీనివాస్ గోపాల్ శ్రీకాంత్ రాజు కమ్మరి సిద్దరాములు తదితరులు పాల్గొన్నారు.



# యాద్గారుపల్లిలో వినాయకుని పూజల్లో పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం, తలకొప్పుల



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 31:-** మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో పలు వినాయక చవితి మండపాల గణేష్ ను ఆదివారం దర్శించుకొని పూజా కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా భక్తి శ్రద్ధలతో పండుగ గ్రామంలో జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందని వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరు బాగుండాలన్నారు. కార్యక్రమంలో, యూత్ ఐకాన్ చెరుకూరి కోటేశ్వర రావు , మాజీ ఎంపీటీసీ అప్పన్నబోయిన వెంకటమ్మ వెంకటయ్య గారు ,గార్లపాటి రమేష్ రెడ్డి, దేవరకొండ నాగయ్య ఆర్మీ, మాజీ వార్డు మెంబర్ ఇరగదిండ్ల యాదగిరి , దేవరకొండ చంద్రమౌళి , జిట్టబోయిన వెంకన్న, గ్రామ కార్యకర్తలు కుంచం బక్కయ్య , సలికంటి నరేష్ , చిమట ఆంజనేయులు , ఎడ్ల సురేష్ , కారంపూడి రవి, బంటు రామచంద్రూ ,పొదిల బలరామ్ , కొండేటి సోమరాజు, వస్కుల గోపి, వస్కుల శేఖర్ , వస్కుల నాగేష్ , ఏడుకొండలు , పోతుగంటి శ్రీకాంత్, ఇరగదిండ్ల రవి పాల్గొన్నారు.

# వేములపల్లిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి

### కాంగ్రెస్ కుట్ర రాజకీయాలు మానుకోవాలి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 31:-** బిజెపి వేములపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో ఆదివారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ ఆదివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ నిన్న బీహార్ లో జరిగిన రాహుల్ గాంధీ యాత్రలో ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మీద అలాగే వారి అమ్మ మీద రాహుల్ గాంధీ చేసిన వాక్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. దేశ ప్రధాని మీద ప్రతిపక్ష నాయకుడు అనాలోచితంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని నరేంద్ర మోడీని రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేక మానసికంగా దెబ్బతీసే కుట్రలకు కాంగ్రెస్ తెరలేపిందని రాష్ట్రపతి ద్రౌపది మూర్ముపై గతంలో సోనియాగాంధీ అవమానపరిచేలా మాట్లాడారని రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేని కాంగ్రెస్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ఆలోచన మార్చుకపోతే దేశ ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ చిర్ర సాంబమూర్తి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమల్ల సీతారాంరెడ్డి, జవ్వాజి సత్యనారాయణ, పెదమాం వెంకన్న మండల నాయకులు బోల్లేదు లవయ్య జెర్రిపోతుల శోభన్ బాబు, చక్కని ఉపేందర్, మజ్జిగపు రాంరెడ్డి ఎరుపుల వెంకటయ్య, ఈట మహేష్, అనిల్ కుమార్, కందాటి రమేష్ రెడ్డి, నరేష్, మహేష్ శివ, కార్తీక్, మధు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిత్య అన్నదానం

**సిరిసిల్ల ఆగస్టు 31 నవభూమి బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అశేష భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అన్నదానానికి వచ్చిన వారితో మాట్లాడగా ఈ రోజుల్లో వినాయక చవితి నుండి నిమజ్జనం వరకు నిత్య అన్నదానం ఏర్పాటు చేయడం నిజంగా రెడ్డి సంఘానికి అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు.ఎక్కడైనా ఒక్కరోజు అన్నదానం నిర్వహిస్తారు కానీ రెడ్డి సంఘం వారు వినాయక చవితి ప్రారంభం నుండి నిమజ్జనం వరకు అన్నదాన నిర్వహించడం వినాయకుని బొజ్జ ఎలా నిండి ఉంటుందో ప్రతి ఒక్కరి కడుపు కూడా అలా నిండుగా ఉండాలని ఉద్దేశంతో వీళ్ళు ప్రతిరోజు నిత్య అన్నదానం నిర్వహించడం ఆ భగవంతుని ఆశీస్సులు ఈ నిర్వాహకులపై ఉండాలని కోరారు. అలాగే మండప నిర్వాహకులు మాట్లాడుతూ...వినాయక చవితి 42వ వార్షికోత్సవంసందర్భంగా గత రెండు సంవత్సరాల నుండి వినాయక చవితి ప్రారంభం నుండి నిమజ్జనం వరకు అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అనే స్ఫూర్తిపాటిస్తున్నామని ఈ అన్నదానానికి ధాతలు కూడా సహాయ సహకారాలు అందిస్తున్నారు, వారికి కూడా రెడ్డి సంఘం తరపున ధన్యవాదములు తెలియజేశారు.





# స్థానిక సమస్యలపై సెప్టెంబర్ 1,2న ధర్నాలు

◆ 10 నుంచి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ◆ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 31:-** స్థానిక సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1, 2న ఉమ్మడి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పట్టణాల్లో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని ప్రధానంగా సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో అనేక గ్రామాలలో పట్టణాలలో అధ్యయన యాత్రలు నిర్వహించామని యాత్రలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులపై ఒత్తిడి తెచ్చేందుకు ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాలలో జరిగే ధర్నాలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని సూచించారు. పీడిత ప్రజల కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి బిజెపి రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నాడు జరిగిన పోరాటం వాస్తవాలు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఈనెల 10 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆనాడు పోరాటంలో పాల్గొన్న పోరాట యోధులను కుటుంబ సభ్యులను సానుభూతిపరులను గుర్తించి వారిని సన్మానించనున్నట్లు చెప్పారు. ఆ పోరాట చరిత్రను ప్రజలకు వివరించి చైతన్యపరిచేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధం కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఒన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, మండల కార్యదర్శులు రవి నాయక్, వినోద్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రెవిడాల పరశురాములు, అయూబ్, నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి, కరిమున్నిసా, దయానంద్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి, రమణరెడ్డి, లక్ష్మీనారాయణ, రామారావు పాల్గొన్నారు

# గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు

◆ రక్షణ త్రైపాక్షిక సమావేశంలో సీఎండీ ఎన్ బలరామ్ నాయక్




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి:** గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని,కార్మిక సంఘాలు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకొని అవసరమైన చర్యలను తక్షణమే తీసుకుంటామని సింగరేణి సంస్థ చైర్మన్,ఎండి ఎన్ బలరామ్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్ఎన్ఆర్ గార్డెన్స్ లో 49వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారితో పాటు డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మికసంఘాల ప్రతినిధులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్దేశించి మాట్లాడారు.సింగరేణి సంస్థ ఉత్పత్తిలో ఆదర్శప్రాయంగా ఉందని, అలాగే రక్షణలో కూడా ప్రమాద రహిత కంపెనీగా రూపుదిద్దాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ప్రతి కార్మికుని ప్రాణాలు ఎంతో విలువైనవని అన్నారు. ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, అలాగే యాజమాన్యంతో పాటు కార్మికులు కూడా రక్షణను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రాణనష్టం చాలా ప్రమాదాల్లో నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్లే చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణ లేని పని ప్రదేశాల్లో విధులు నిర్వహించమని యాజమాన్యం ఎప్పుడూ ఒత్తిడి చేయబోదని అదే సమయంలో ప్రతీ ఒక్కరూ కూడా స్వీయ రక్షణ అత్యంత ముఖ్యమన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. మహిళా ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, వారి రక్షణ తప్పనిసరిగా సంస్థ చూసుకుంటుందని తెలియజేశారు.గనుల్లో రక్షణ పెంపుదలకు కార్మిక సంఘాలు అనేక సూచనలు చేశాయి.నాణ్యమైన హెల్మెట్లు, బూట్లు సరఫరా చేయాలని, వైద్య సేవలు పెంపుదల, క్యాంటీన్లలో మెరుగైన సౌకర్యాలు. కొత్త యంత్రాల కొనుగోలు, ఆధునీకరణ, అవసరమైన సిబ్బంది నియామకం వంటి అనేక అంశాలపై గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ ఇఎన్టీయుసి సెక్రెటరీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ ఇతర నాయకులు పలు సూచనలు చేశారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల్ థా, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ టిఆర్ కన్నన్ ఇతర డిజిఎంఎస్ అధికారులు సింగరేణి వ్యాప్తంగా రక్షణ పెంపుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.అనంతరం జనరల్ మేనేజర్ సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ రక్షణ నివేదికను సమర్పించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ ఉన్నత అధికారులు, యూనియన్ నాయకులు కార్మికులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

### స్వార్థ రాజకీయాల కోసం వినాయకుణ్ణి

# నడి రోడ్‌పై పెట్టడం సిగ్గు చేటు

◆ తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నాయకులు



**భూపాలపల్లి,ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఆదివారం రోజున కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శనివారం రోజున మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మంథని పట్టణంలో నడి రోడ్డు పైన వినాయకుణ్ణి విగ్రహాన్ని పెట్టి రైతులకు యూరియా ఇవ్వాలని ధర్నా చేయడం హేయమైన చర్య అని, హిందువులు మొదటగా కొలిచే వినాయకుని కించ పరచడం సరికాదని,దీనిని మేము పూర్తిగా ఖండిస్తున్నాం అని అన్నారు.ఈ చర్య సనాతన ధర్మానికి,హిందూ మత సామరస్యానికి, హిందువుల మనోభావాలకు భంగం కలిగించే విధంగా ఉందని అన్నారు.గణపతి విగ్రహాన్ని ముందు పెట్టుకుని రాజకీయం చేయడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు.ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా హిందూ మత సామ రస్యాన్నీ,సౌభ్రాతృత్వాన్ని,ఐక్యతను కాపాడి, భాద్యుల పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాబట్టి మంథని నియోజక వర్గం లోని వినాయక భక్తులు,ధర్మ మత,ప్రచారక బ్రాహ్మణ అర్చకులు,భగవంతుని సేవకులు, హిందూ ప్రచార ధార్మిక సంస్థలు ప్రతి ఒక్కరూ కూడా ఈ సంఘటనను వ్యతిరేకించి రాజ్యాంగ బద్ధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఇట్టి ఘటన పై అన్ని వినాయక మండపాల్లో భగవంతునికి వినతిపత్రాలు ఇస్తూ ఘటనలు కారకులైన వారికి కటిన శిక్ష విధించాలని ప్రార్ధనలు చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ప్రతిపక్ష పార్టీ నాయకునిగా ఏదైనా నిరసన తెలుపాలనుకుంటే ప్రజాస్వామ్య బద్ధంగా,శాంతి యుతంగా నిరసన తెలుపే హక్కు ఉన్నప్పటికీ ఇలాంటి చర్యలకు పాల్పడడం నిజంగా సిగ్గు చేటు అని పేర్కొన్నారు. ఈ చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి అజ్మీరా జంపయ్య,డిసిసి చైర్మన్ ఎస్సీ విభాగం మరియు ఈజీసీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్,కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నీటిపారుదల ఇఇగా బాధ్యతలు చేపట్టిన గోపినాథ్



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 31:-** మిర్యాలగూడ నీటిపారుదల శాఖ (ఎన్ఎస్పి)డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఎం. గోపినాథ్ ఆదివారం డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇంచార్జ్‌గా ఉన్న ఇఇ కరుణాకర్ నుండి బాధ్యతలు స్వీకరించారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ -4డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉన్న ఆయనకు రాష్ట్ర నీటిపారుదల శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 89 మంది ఇంజనీర్లకు పదోన్నత్తులు కల్పిస్తూ ఈ నెల 30న జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా గోపినాథ్ పదోన్నతి పొందారు. గోపినాథ్ 15 ఏళ్ల క్రితం మిర్యాలగూడ ఒ అండ్ ఎం సబ్ డివిజన్, అనంతరం కోదాడ సబ్ డివిజన్, మంచిర్యాల, నిజామాబాదు జిల్లాలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని మళ్ళీ మిర్యాలగూడకు వచ్చారు. నేడు ఇక్కడనే ఇఇగా పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు, చెరువులు కింద ఆయకట్టుకు సక్రమంగా నీరందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతలు చేపట్టిన గోపినాథ్ ను డిఇఇ ఎం.శ్రీనివాస్ నాయక్, ఎఇ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ మధుసూదనచారి, సూపరింటెండెంట్ ఎండి. హనీఫ్, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఎండి.హబీబ్, వర్క్ ఇన్స్పెక్టర్లు రవి, టీ.రాములు, ఐఎన్టీయుసి జిల్లా చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పరిక వెంకటేశ్వర్లు, నజీర్ ఖాన్, నర్సయ్యలు స్వాగతం పలికి సత్కరించారు.

# బిసిలకు 42% బిల్లు అసెంబ్లీలో ఆమోదించటం అర్శించదగ్గ విషయం

### విన్నపం ఒక పోరాటం చీకూరు లీలావతి



**హైదరాబాద్ :** హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బిసి జనరల్ సెక్రటరీ నందగోపాల్ నిర్వహించిన బిసి ల యుద్ధభేరి ముఖ్యసమావేశంలో పాల్గొన్న విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీకూరి లీలావతి ఈ సందర్భంగా మాట్లాడుతూ..నేడు స్థానిక సంస్థలలో %దీజ% లకు 42% రిజర్వేషన్లు కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హుజూర్నగర్ నియోజకవర్గ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు..బిసి లకు రాజ్యాధికారం కోసం 42% రిజర్వేషన్లు అమలుచేయడం ద్వారా ఎంతోమంది బిసి లకు రాజ్యాధికారం వస్తుంది. స్థానికసంస్థల్లోనే కాకుండా చట్టసభల్లో కూడా బిసి లకు ఇదేవిధంగా పార్లమెంట్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిసి టైగర్ జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఎమ్మెల్సీ , శ్రీ బండారు దత్తాత్రేయ మాజీ గవర్నర్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి , సిపిఐ పార్టీ నాయకులు నారాయణ బిసి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బుగ్గ రామన్న యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 31:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గణేష్ పంచమరాత్రోత్సవాలలో భాగంగా పట్టణ కేంద్రంలో పలు గణనాథుల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ నగర్ లోని బుగ్గ రామన్న యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమానికి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ , రజిని, వలం దాస్ ప్రవీణ్ పోతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించగా. పట్టణ కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అభినవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు కడవేరు వెంకటేష్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా ఈ కార్యక్రమాలలో మాజీ కౌన్సిల్ భోగా భానుమతి విష్ణు, అభినవ యూత్ అధ్యక్షుడు జోగు రవీందర్, బుగ్గ రామన్నయువజన సంఘం అధ్యక్షుడు గుండు సాయి,కర్నాటి అంజమ్మ,, మహేశ్వరం ప్రసాద్, వల్లందాస్ నవీన్, బొద్దుల శంకర్, వేషాల వేణు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూ ఆశాలను నిర్బంధించడం దుర్మార్గం



**సిరిసిల్ల ఆగస్టు 31 నవభూమి బ్యూరో:**ఆశాలపై ప్రభుత్వం ప్రయోగిస్తున్న అక్రమ నిర్బంధాన్ని వెంటనే ఆపాలి తమ హక్కుల కోసం రేపు సెప్టెంబర్ 1 చలో హైదరాబాద్ వెళతారని ఆశాలను ముందు రోజే పోలీస్ స్టేషన్లకు తీసుకొచ్చి లెటర్లు రాయించుకోవడం , సంతకాలు పెట్టించుకుని భయభ్రాంతులకు గురి చేయడం మానుకోవాలి అక్రమ అరెస్టులు , నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు ప్రభుత్వానికి ఆశాలంటే అంత భయం ఉంటే వెంటనే వారి సమస్యలు , డిమాండ్లను పరిష్కరించాలి సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్

# పెద్దపల్లి ఎంపీ చిత్రపటానికి పాలాభిషేకం

**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలుకు హాల్టింగ్ ఇప్పించినందుకు ఆదివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పల్లె రాజు మాట్లాడుతూ ఎంపీ వంశీకృష్ణ మంచిర్యాల సింగరేణి ప్రాంత ప్రజల సౌకర్య%శీ% కోసం వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు మంచిర్యాల స్టేషన్ లో హాల్టింగ్ ఇచ్చేందుకు పార్లమెంట్ లో గలమెత్తి, కేంద్ర ప్రభుత్వ రైల్వే శాఖతో పలుమార్లు చర్చలు జరిపి మంచిర్యాలలో హాల్టింగ్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ , గోపు రాజం , పుల్లూరి కళ్యాణ్ , పలిగిరి కనకరాజు , బత్తుల వేణు,నేరెళ్ళ చంద్రయ్య ,కట్లా రమేష్ , పాల రాజు , బొనగిరి రవీందర్ , రాం సాయి , రాచర్ల సరేష్, కాసర్ల ప్రకాశ్ ,రామగిరి శ్రీనివాస్, నల్లూరి రాజు , రవీందర్, రామస్వామి , రాములు ,స్వరాజ్యం , మహిళా నాయకురాలు పుష్ప , సునీత , తదితరులు పాల్గొన్నారు.



# చిన్న- సన్న కారు రైతులందరికీ యూరియా అందేలా పటిష్ట కార్యాచరణ: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**రామగిరి, ఆగస్టు 31 (నవభూమి న్యూస్):** రామగుండం ప్రాంతం పరిధిలోని చిన్న - సన్న కారు రైతులందరికీ అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉండేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో యూరియా లభ్యత, పంపిణీ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాల వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండం ప్రాంతంలో గత సంవత్సరం కంటే ప్రస్తుతం అధికంగా యూరియా సరఫరా చేసినప్పటికీ రైతుల వద్ద కోరత ఉండటానికి గల కారణాలు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి గ్రామం పరిధిలో చిన్న సన్నకారు రైతులందరికీ యూరియా తప్పనిసరిగా అందేలా వ్యవసాయ అధికారులు పట్టిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలోని పెద్ద రైతులు యూరియా కు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని కలెక్టర్ సూచించారు.రైతుల అవసరాల మేరకు యూరియా అందుబాటులో ఉందని, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ జిల్లాకు అవసరమైన యూరియాను ఎప్పటికప్పుడు స్టాక్ తెప్పిస్తున్నామని, రైతులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.రైతులు యూరియా స్టాక్ పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని, ముందుగా స్టాక్ పెట్టుకోవడం వల్ల యూరియా లోని శక్తి తగ్గిపోయి పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు.ఈ సమావేశంలో మండలాల వ్యవసాయ అధికారులు బండి ప్రమోద్ కుమార్, కల్వల సతీష్, కొప్పుల ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెగిపోయిన రోడ్డును పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 31 నవభూమి:** ఎల్లారెడ్డిపేట రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని పధిర రామలక్ష్మన్ పల్లి మధ్యన తెగిపోయిన రోడ్డు కాజ్ వే ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్ కే సాబేరా బేగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య లు మాట్లాడారు ఎల్లారెడ్డిపేట మండలం నుండి ముస్తాబాద్ మండలానికి నేరుగా ఉన్న ఈ రోడ్డు తెగిపోవడం మూలంగా ప్రజలకు ఇబ్బంది ఏర్పడిందని అన్నారు సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు వెంటనే ఆర్ అండ్ బి ఈ ఈ ఎస్టిమేషన్ వేసి పంపించడం జరిగిందన్నారు నాలుగు రోజులలో తాత్కాలిక రోడ్డు నిర్మాణానికి పని ప్రారంభమవుతుందని అన్నారు రానున్న కాలంలో ఇలాంటి ఇబ్బందులు మరోమారు పునరావృతం కాకుండా లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి నాయకులు చెన్ని బాబు చెరుకు ఎల్లయ్య పందిర్ల శ్రీనివాస్ మిండేటి శ్రీనివాస్ సురేందర్ గోపాల్ బండారి బాల్ రెడ్డి కల్లూరు బాపురెడ్డి గంట బుచ్చగౌడ్ కంచర్ల శ్రీనివాస్ లాల్ మొహమ్మద్ కంచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## భర్త వేధింపులకు తాళలేక కడతేర్చిన భార్య





**మోమిన్‌పేట్ (నవభూమి ప్రతి నిధి):** మోమిన్ పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామ పరిధిలో అమానుష ఘటన జరిగింది వేధింపులు తట్టుకోలేక ఓ భార్య కట్టుకున్న భర్తను కడతేర్చింది. వివరాలు ఇలా ఉన్నాయి మోమిన్ పేట్ ఎస్సై అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం బంటారం మండల పరిధిలోని రొంపల్లి గ్రామానికి చెందిన కుర్వ కుమార్(35) రేణుక(30) దంపతులు గత రెండు సంవత్సరాలుగా కేసారం గ్రామ పరిధిలో గల ఓ వెంచర్లో జీవనం కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు తన భర్త మద్యం తాగి నిత్యం వేధిస్తున్నాడని విసిగిపోయిన ఆమె ఆదివారం నాడు ఉదయం రేణుక తన భర్త కుమార్ మద్యం మత్తులో ఉండగా తన కళ్లలో కారం కొట్టి మెడకు కేబుల్ వైరు చీర బిగించి ఊపిరాడకుండా చేసి చంపేసింది. మృతునికి ఇద్దరు పిల్లలు మనోజ్(8) సందీప్(5) ఉన్నారని మోమిన్ పేట్ ఎస్సై అరవింద్ తెలిపారు. మృతుని తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు

## మిర్యాల సేవలు ఘనీయం

**మాజీ సర్పంచ్‌లు పల్లె,అల్లం**




**రామగిరి, ఆగస్టు 31 (నవభూమి న్యూస్):** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి సేవలు గణనీయమని రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, పన్నూరు సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి అన్నారు. సెంటినరీ కాలనీలోని పన్నూరు సాయిరాం గార్డెన్ లో ఓసీపీ-1లో సీనియర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం ఆయనను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్మికుల సంక్షేమం కొరకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బత్తుల రమేష్, అసం తిరుపతి, బోగే.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సాదా సీదాగా సరదాగా కాసేపు

**రామగిరి, ఆగస్టు 31 (నవభూమి న్యూస్):** సాధారణంగా రాజకీయ నాయకులు ప్రజల్లోకి వస్తే ఎప్పుడు బిజీగా గడుపుతారు. ఇక ప్రతిపక్ష హోదా ఉంటే మాత్రం క్షణం తీరిక ఉండదు...ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉండాల్సి ఉంటుంది... కొద్దిసేపు ఎక్కడైనా సరదాగా ఉండేందుకు ప్రయత్నించినా సమయం దొరకదు. కానీ ఇక్కడ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌లు కాసేపు సరదాగా స్థానిక నాయకులతో ముచ్చటించారు. రామగిరి మండలంసెంటనరీ కాలనీ లో ఓ కార్యక్రమానికి వచ్చిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌తో కలిసి ఇలా స్థానిక ఫ్రెండ్స్ కేఫ్ లో సాధారణ వ్యక్తుల్లా టీ తాగుతూ ముచ్చటించారు.



### మహనీయుల జయంతి కమిటీల్లో

# అన్ని కులాల్లో అవకాశం కల్పించాలి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి
- పొన్నం.ప్రభాకర్ గౌడ్కు విజ్ఞప్తి
- తెలంగాణ బీసీ బహుజనసంక్షేమ
- సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు
- ప్రతాపగిరి.విజయ్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధి:**మహనీయుల జయంతి కమిటీల్లోఅన్నీకులాలకు అవకాశం కల్పించాలని రాష్ట్రబీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం.ప్రభాకర్కు తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రతాపగిరి.విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 112 బిసి కులాలు తమ తమ హక్కుల సాధన కొరకు ఆయా ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తూ బీసీల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. కులాల వారిగా వారి కులంలోని వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం కోరకు తమ వంతు కృషిగా రాజకీయంగా ఎదగడం కోరకురాజకీయపార్టీలపదవులలో అవకాశాలు స్థానిక ప్రజలకు సేవ చేయడం కోసం జరుగుతూనే ఉన్నదన్నారు.ప్రతి ఒక్క బీసీ నాయకులు ప్రజాప్రతి నిధులుగా వార్డు మెంబర్ నుండి సర్పంచ్, ఎంపిటిసి,జడ్పిటిసిలుగానే కాకుండా శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో సీట్లు కేటాయించాలని డిమాండ్తో పలురాజకీయపార్టీలకు విజ్ఞప్తిచేస్తున్నమన్నారు. వారివారి కులాల అభ్యర్థుల గెలుపు కొరకు కృషిచేస్తూనే రాష్ట్రంలోనిఎన్నోకుల సంఘాలు బిసి సంఘాలుగా ఒక్కటై అనేక సమావేశాలు ఏర్పాటుచేసుకుంటూ సమస్యలను సాధించు కొంటూ ఐకమత్యముతో కలిసి రాష్ట్ర రాజకీయాలలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారనితెలిపారు. కులాల్లోని వీరిలో కొందరు గత దశబ్దాలనుండి బిసికులాలకొరకు సమాజంలోని అన్నివర్గాల ప్రజల హక్కులుసాధించటం కోసం అనేక పోరాటాలు చేసినారన్నారు. అమరులైన మహనీయులు మహా నుభావుల జయంతి వర్ధంతిల నివాళులర్పించటం కోసం అధికారికంగా నిర్వహించాలని గత ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయగా స్పందించినట్లు తెలిపారు.ప్రభుత్వాలు జయంతి కార్యక్రమాలను అధికారికంగా చేయటం జరుగుచున్నాయి కానీ బిసి బహుజన కులాల హక్కుల సాధన కోసం కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, కొండ లక్ష్మణ్ బాబూజీ, ప్రొఫెసర్ జయశంకర్, తదితర మహనీయుల కార్యక్రమాలకు ప్రభుత్వం నిర్వహించే జయంతి కార్యక్రమాల కమిటీల్లో మహాను భావులను కొందరికే పరిమితం చేయకుండా అన్ని బిసి కుల సంఘాలకు అవకాశం కల్పిస్తూ బిసి కుల సంఘాల ఆధ్వరంలో ఏర్పాటు చేయటానికి ప్రభుత్వమే అధికారికంగా ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు.అలాగే కమిటీ నియమించే రోజున 112 బిసి కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులను ఆహ్వానించాలని గుర్తుచేస్తున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి నాడు గౌడ కులానికి నిర్వహణకమిటీచైర్మన్గా నియమించి మిగతాబిసికులాలకు రాష్ట్ర కన్వీనర్లుగా,కొండా లక్ష్మణ్ బాబూజీ జయంతికి పద్మశాలి కులానికి నిర్వహణకమిటీచైర్మన్గా మిగతా బిసి కులాలకు రాష్ట్ర కన్వీనర్లుగా,దొడ్డి కొమురయ్య జయంతికియాదవులకు,కుర్మలకు నిర్వహణ కమిటీ చైర్మన్గా మిగతా కులాలకు రాష్ట్ర కన్వీనర్లుగా,చాకలి ఐలమ్మ జయంతికి రజకులకు నిర్వహణ కమిటీ చైర్మన్గా మిగతా కులాలకు రాష్ట కన్వీనర్లుగా, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కి విశ్వబ్రహ్మనులకు నిర్వహణ కమిటీ చైర్మన్గా మిగతా కులాలకు రాష్ట్ర కన్వీనర్లుగా తదితరుల కమిటీలను ప్రభుత్వం నిర్వహించాలని కోరుతున్నారు.ఆయా కార్యక్రమాలకు రాష్ట వ్యాప్తంతో పాటు జిల్లాల్లో అధిక సంఖ్యలో కుల సంఘాలు పాల్గొని విజయవంతంగా జరుగుతుందని తెలియపరుస్తూన్నమన్నారు. రాష్టంలో ఉన్న బిసి హాస్టల్లలో మహాత్మ జ్యోతిబా గురుకుల పాఠశాల కళాశాలల్లో జయంతి కార్యక్రమాలను జరుపుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా ఆదేశాలను జారీ చేయగలరని తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం బిసి కులసంఘాలు విజ్ఞప్తిచేస్తున్నాయి అని ప్రతాపగిరి విజయకుమార్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు.ఈకార్యక్రమంలో తెలంగాణ కుమ్మరి సంఘంరాష్ట్ర అధ్యక్షులు,ఆకారపు.మోహన్, తెలంగాణ వడ్డెర సంఘంరాష్ట్ర అధ్యక్షులు, పల్లపు. సమ్మయ్య, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బోనగాని.యాదగిరి గౌడ్, విశ్వబ్రాహ్మణ సంఘంరాష్ట్ర అధ్యక్షులు, ఎర్రోజు.భిక్షపతి, తెలంగాణ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,నూతనకంటి ఆనందం,సంచార జాతులసంఘం రాష్ట్ర అధ్యక్షులు,తిపిరిశెట్టి. శ్రీనివాస్,మేదరి మహేం ద్ర సంఘం రాష్ట్రఅధ్యక్షులు, జోగ్రిగల.శ్రీనివాస్ తెలంగాణ పద్మశాలి సంఘం అసోసియేట్అధ్యక్షులు, దుస్సా.శివశంకర్, తెలంగాణ గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జిడ్డి.కనకయ్య, తెలంగాణ దొమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు,ఆరే. రాములు, తెలంగాణ దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కాజీపేట.వెంకట్రాం నర్సయ్యులుపాల్గొన్నారు

### రౌడీ కోతులు..కేడీ కుక్కలు..

# భయాందోళనలో ప్రజలు



**కాటారం,ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని గ్రామాలతో పాటుగా,కాటారం గ్రామ పంచాయతీలో కూడా కుక్కలు, కోతులు రాజ్యం ఏలు తున్నాయి. ప్రాంతాల వారీగా పంచుకుని జనాలను భయపెడుతున్నాయి. ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. ఆదివారం రోజున కాటారం మండల కేంద్రంలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన సంబరాతి వెంకన్న కోతులను కొడుతుందగా జారీ కింద పడి చేయి విరిగింది.మొన్నటికి మొన్న ఇప్పలగూడెం లో ఒక వృద్ధురాలు పై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి.ఇలా కోతుల దాడుల్లో గాయ పడిన వారు కోకొల్లలు.కాటారం గ్రామ పంచాయతీ లో జనం కంటే ఎక్కువగా కోతులు,కుక్కలే దర్శనమిస్తున్నాయి.దీంతో జనం బయటకు రావాలంటేనే హడలిపోతున్నారు.అలాగని ఇంట్లో కూర్చుంటే కోతుల బెడద అక్కడ కూడా తప్పడం లేదు.వందల కోతులు మందలు మందలు గా గ్రామంలోకి వచ్చి పడటంతో జనం బిక్కు బిక్కు మంటున్నారు.వచ్చిన కోతులు జనాల మీదకు ఎగ బడుతూ రౌడీయిజం చేస్తున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. అందినకాడికి ఆహార పదార్థాలు ఎత్తుకెళ్లి పోతున్నాయని,దీనికి తోడు కుక్కలు కూడా వీధుల్లో స్వైరవిహారం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోతులు,కుక్కల బెడద తో ప్రజలు సతమత మవుతున్నారు.జనం ఇళ్ల నుంచి ఒంటరిగా బయటకు రావాలంటే బెదిరి పోతున్నారు.ముఖ్యంగా చిన్నారులను ఒంటరిగా ఎవరూ బయటకు పంపడం లేదు.పనుల కోసం బయటకు వస్తే వీధుల్లో,రహదారుల్లో కుక్కలు, కోతులు దాడి చేస్తాయని జనం హడలి పోతున్నారు.ఒకటి రెండు కాదు వందల సంఖ్యలో కోతులు వీధుల్లో తిరుగుతూ ప్రజల పైకి వస్తున్నాయి.అటవీ ప్రాంతాలలో ఉండాల్సిన కోతులు నివాస ప్రాంతాలకు వచ్చి ఇళ్లలో బీభత్సం చేస్తున్నాయని,తరిమేందుకు ప్రయత్నిస్తే దాడుల కు తెగ బడు తున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఇదే విధంగా కోతులు పెద్ద సంఖ్యలో గ్రామంలోకి రావడంతో పంచాయతీ సిబ్బంది కోతులను పట్టేవారిని పిలిపించి కోతుల ను గ్రామం నుంచి తరిమేశారు.కాని కొన్ని



నెలల తర్వాత తిరిగి కోతుల గుంపులు రావడంతో సమస్య మళ్ళీ మొదటికొచ్చింది.ముఖ్యంగా పిల్లలు,వృద్ధులు భయంతో బయటికి రాలేని పరిస్థితి ఉంది.ఒక వైపు కోతుల బెడదతో సతమతమవుతుంటే మరో వైపు వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాన్ని హడ లెత్తిస్తున్నాయి.ఇప్పటికే పలు చోట్ల కుక్కలు కరుస్తున్నాయని జనం పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు.ప్రమాదకర పరిస్థితులు ఏర్పడి ప్రజల ప్రాణాల మీదకు రాకముందే గ్రామంలో కోతులు,కుక్కల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.కాటారం సమీపంలో ఉన్న అటవీ ప్రాంతం నుంచి వచ్చే కోతులే కాకుండా ఎక్కడెక్కడో పట్టుకున్న కోతులను కూడా తీసుకొచ్చి ఇక్కడ వదిలి పెడుతున్నారు.దీంతో వీటి సంఖ్య విపరీతంగా పెరిగి పోయింది.ప్రస్తుతం మందలు మందలు గా ఉన్న కోతులను సమీపంలోని అటవీ ప్రాంతంలోకి తరిమి వేయాలంటే పంచాయతీ సిబ్బంది కొండ ముచ్చులను తీసుకొచ్చి వీటిని అటవీ ప్రాంతంలోకి తరిమి వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.పలు గ్రామ పంచాయతీలలో ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో కోతులు పట్టించిన వారికే మా మద్దతు ఇస్తాం అని తీర్మానాలు కూడా చేసుకున్నారు.ఏది ఏమైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గ్రామాల్లో కోతులు,కుక్కల బెడద నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటి ఎన్నిక



**నేరేడుచర్ల ఆగస్టు31 నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) నూతన మండల అధ్యక్షుడిగా యారవ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా షేక్ సత్తార్, కోశాధికారిగా గుంజా రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ అధ్యక్షతన పూర్తి కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా పారేపల్లి శేఖర్ రావు,ముఖ్య సలహాదారులుగా షేక్ చిన్న ఖాజా వళి,నకిరేకంటి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా షేక్ షరీఫ్,తుడుం అజయ్ కుమార్,సహాయ కార్యదర్శులుగా షేక్ సైదా,పఠాన్ కరీముల్లా,గుంజ బిక్షం,సహాయ కోశాధికారిగా నీలా రామ్మూర్తి, ఆర్గనైజర్ గా బొమ్మ మట్టయ్య, సహాయ ఆర్గనైజర్ గా చింతల ఈశ్వరయ్య,కమిటీ సభ్యులుగా పటాన్ నాగుల్ మీరా,ఇంజమూరి వెంకన్న,సట్టు నాగరాజు,షేక్ రహీమ్ తుల్లా,షేక్ జానీ,మక్కల నాగమ్మ,జంపాల శ్రీనివాస్, నన్నేపంగ నరేష్,వేముల శివ,కుర్రి శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ మాట్లాడుతూ... భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులందరూ భవన నిర్మాణ రంగాన్ని నమ్ముకొని జీవిస్తున్న కార్మికుల పెండింగ్ క్లైమ్లను తక్షణమే పరిష్కరించాలన్నారు.55 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని,పనిముట్ల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా సంక్షేమ పథకాలను అందించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిత్యం కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్,భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## వినాయక అన్నదానం ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ సర్పంచులు





**రామగిరి,ఆగస్టు 31 (నవభూమి న్యూస్):** రామగిరి మండలం నాగేపల్లి గ్రామం ఏ బ్లాక్‌లోని ఏ బ్లాక్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ఆదివారం నాగేపల్లి గ్రామ మాజీ సర్పంచులు కొండవేనా ఓదెలు యాదవ్, తీగల సమ్మయ్య, బాపూరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ ప్రాంతము సుబిక్షంగా ఉండాలని, అందరిపై దేవుని కరుణ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు తీగల సది, ఎర్రం శంకర్, ఎండి చాంద్ పాషా, కొండవేనా ప్రభాకర్, బండి మొగిలి,యూత్ కమిటీ సభ్యులు చింతం మహేందర్, కండె రవి, నామని నాగేష్, దాసరి రాజు, కారు పాకల బాలయ్య, పందుల సోమ శంకర్, పందుల లక్ష్మణ్, రాము, కొండోజు రాజు, బియ్యని వెంకటేష్, గుండం పాపయ్య, జక్కుల వెంకటేష్, దొమ్మటి కిరణ్ కుమార్, ఈదునూరి తిమోతి, చింతకుంట రాజశేఖర్, పందుల రవి, ఈసం పెల్లి అరుణ్ కుమార్, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## గణనాథుడిని దర్శించుకున్న పుట్ట దంపతులు



**రామగిరి, ఆగస్టు 31 (నవభూమి న్యూస్):** మంథని మున్సిపల్ పరిధిలోని సావిత్రీబాయి పూలే కాలనీలో నెలకొల్పిన గణనాథుడిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్%-%శైలజ దంపతులు దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆదిదేవుడికి పూజలు చేశారు.అనంతరం ఉత్సవ కమిటి నిర్వాహకులు, స్థానిక మహిళలు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆదిదేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పుట్ట దంపతులు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**నవరాత్రులలో భక్తులకు సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నాము**

**క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్**



**రామగిరి, ఆగస్టు 31 (నవభూమి న్యూస్):** కల్వచర్ల గ్రామంలో గోకుల్ నగర్ గణపతి మండపం వద్ద జరిగే నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ కుటుంబ సభ్యులు ఓదెలు సరోజన,గణేష్, పావని శివ కుమార్ సహకారంతో గణపతి మండపం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అనంతరం కమిటీ సభ్యులకు క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం గణేశ్ నవరాత్రుల సందర్భంగా భక్తులకు సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అన్నదానం అన్నది అత్యుత్తమ దానం అని, భక్తులందరికీ ప్రేమతో, భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదం అందజేయడం లయన్స్ క్లబ్ యొక్క సామాజిక సేవలో ఒక భాగమని వారు పేర్కొన్నారు. గణనాథుని ఆశీర్వాదంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగుతాయని లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు, సభ్యులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గారెపల్లి బృందావన్ కాంప్లెక్స్‌లో మహా అన్నదానం

**కాటారం,ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి గ్రామంలో గల బృందావన్ కాంప్లెక్స్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఐదవ రోజున గణపతి మండపం వద్ద అర్చకుడు రాంభట్ల కృష్ణమోహన్ శర్మ ఆద్వర్యం లో భక్తులు స్వామి వారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేసారు. సుమారుగా ఐదు వందల మందికి అన్న ప్రసాద వితరణ చేసినట్లు గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు,గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అమ్మోరు తోట కాలనీలో అన్నదాన కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 (నవభూమి ప్రతినిధి):** ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామం అమ్మోరు తోట కాలనీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన గణనాథుడి మండపం వద్ద గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం చేశారు. ఈ పూజా కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మూడేడ్ల వెంకటరెడ్డిలను కాలనీ వాసులు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకో వడం సంతోషంగా ఉందన్నారు. కులమతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం, క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెర్ర శ్రీశైలం,షాహిద్, భూపతి రామకృష్ణ, పెరుమల్ల విక్రమ్, వంశీ, శెట్టిమళ్ళ శ్రీకాంత్, శ్రీనాథ్, పంబాల మధుకర్, శివాజీ, తెలగమళ్ళ రాజేందర్, ప్రశాంత్, కర్ణాకర్, శివ, అఖిల్(మిట్టు), గుండె మధు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సైబర్ ఉచ్చులో పడి మోసపోయిన వ్యక్తి




**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆదిల్ పేట గ్రామానికి చెందిన వ్యక్తి సైబర్ ఉచ్చులో పడి 70000 వేలు పోగొట్టుకున్నారు. పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం బాధితుడునికి వాట్సాప్ లో వర్క్ ఇండియా అనే పేరుతో ఒక మెసేజ్ వచ్చిందని, అందులో పార్ట్ టైం జాబ్ ఆఫర్ ఉందని తెలిపారు. వారిచే పంపిన లింక్ ద్వారా రివ్యూస్ ఇవ్వాలనీ, వాటి స్క్రీన్ షాట్ తీసి పంపితే రోజుకు రూ.3000 నుంచి రూ.6000 వరకు సంపాదించవచ్చని తెలిపారని తెలిపారు. మొదటగా వారు 1500 రూ పంపిన తరువాత, మెంబర్షిప్ అవసరం అని నమ్మించి నాలుగు ట్రాన్సాక్షన్లలో మొత్తంగా రూ.70,000 తీసుకున్నారని తరువాత డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినపుడు ఎటువంటి స్పందన లేకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు పట్టణ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారని,ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.పట్టణ ప్రజలకు బ్యాంక్ ఓటిపిలు లింకులు ఎవరితోనూ పంచుకోవద్దని, ఆన్లైన్ లో దృవీకరించని ఉద్యోగ ఆఫర్లు, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని పట్టణ ఎస్ఐ సూచించారు.మోసపోతే వెంటనే 1930 నంబర్కి ఫోన్ చేసి, %షుషు.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.ఱఅ%లో ఫిర్యాదు చేయాలని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సిరెడ్డిల కృషి ఫలితంగా చెన్నూరు రిజర్వాయర్



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 30:** పాల కుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల అహర్నిశలు కృషి పట్టుదల ఫలితంగా పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం పొందింది.1015 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టు ద్వారా పాలకుర్తి రైతులకు సుస్థిరమైన నీటివనరులు లభించబోతున్నాయి.ఇది కేవలం ఒక ప్రాజెక్టు మాత్రమే కాదు భవిష్యత్తులో రైతు కుటుంబాల జీవన విధానాన్ని మార్చే గొప్ప అడుగని,ఈ ప్రభుత్వం నిజమైన ప్రజాప్రభుత్వం రైతును రాజు చేయడమే ప్రధాన లక్ష్యం! రైతు అభివృద్ధి అంటే గ్రామ అభివృద్ధి, గ్రామ అభివృద్ధి అంటే రాష్ట్ర అభివృద్ధి అని చూపిన ఈ నిర్ణయం చరిత్రలో బంగారు అక్షరాలతో నిలిచిపోతుందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నీటి పారుదల శాఖ మంత్రికి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# లక్ష్మీదేవి ఆలయంలో 24 గంటల భజన సంకీర్తనలు





**కాటారం,ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి గ్రామంలో గల లక్ష్మి దేవర ఆలయంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ఆదివారం రోజున గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినాయక నవరాత్రుల్లో బాగంగా ఐదవ రోజు ఆదివారం రోజున మండపం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యం లో 24 గంటల భజన సంకీర్తనలు (ఎఖాహం) భజన బృందం వారిచే అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గారెపల్లి గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# గణపతి మండపం వద్ద వైభవంగా కుంకుమ పూజలు

**కాటారం,ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపాన గల తెలంగాణ గ్రామీణ బ్యాంకు దగ్గర ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ఆదివారం రోజున వినాయకునికి మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అభిషేకాలు,అర్చనలు నిర్వహించి వేద పండితుల మంత్రోచ్ఛనల మధ్య కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం వచ్చిన భక్తులకు పూజారి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అంద జేశాడు.గణపతి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఈ మండపం వద్ద ప్రతి రోజు ఒక కార్యక్రమం నిర్వహించబడునని కమిటీ సభ్యులు తెలియ జేసారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ప్రతి రోజూ అన్న ప్రసాద వితరణ చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రాణం తీసిన అన్నాతమ్ముళ్ళ మధ్య భూవివాదం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 (నవభూమి ప్రతినిధి):** అన్నాతమ్ముళ్ళ మధ్య భూవివాదం దండుమైలారంలో తమ్ముడి దారుణ హత్యకు దారి తీసింది. 11 గంటల భూమి విషయంలో చెలరేగిన ఘర్షణ కొడవళ్ళు, గొడ్డల్ల తో నరుక్కునే వరకు వెళ్ళింది. ఈ ఘర్షణలో ఒకటి ప్రాణం పోగా మరో మహిళ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. పలువురికి తీవ్ర గాయాలతో ఆసుపత్రులు పాలయ్యారు. ఈ ఘటనతో దండుమైలారం గ్రామం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఇరు వర్గాల ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోగా గ్రామంలో ఉధృత పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని దండుమైలారం గ్రామానికి చెందిన గుడేటి జంగయ్య అనే వ్యక్తికి గ్రామంలోని సర్వేనెంబర్ 156, 158, 159లో 18 ఎకరాల 12 భూమి ఉంది. ఈ భూమిని తన కుమారులు గుడేటి నరసింహ, గుడేటి మల్లయ్య, గుడేటి యాదయ్య, గుడేటి జంగయ్యలకు ఒక్కో భాగానికి నాలుగు ఎకరాల 23 గుంటల భూమి చొప్పున పంపకాలు జరుగాయి. అయితే గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య అనే కొడుకులకు 11 గంటల భూమి తక్కువగా వచ్చింది. గుడేటి నరసింహ, గుడేటి యాదయ్యలకు అదనంగా 11 గుంటల భూమి ఉంది. ఈ విషయమై గత రెండు, మూడు సంవత్సరాలుగా వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసుకున్నారు. అయితే గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య కుమారులు ఈ భూమి విషయమై నరసింహ, యాదయ్య వారసులను అడుగుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్న తరుణంలో ఆదివారం గుడేటి నరసింహ, గుడి యాదయ్య వారసులు సదరు వివాదాస్పదమైన భూమిలోకి వెళ్ళి నాట్లు వేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య వారసులు బాలరాజు, ధనరాజు, వెంకటరాజు, పావని, మంజుల అడ్డుకునేందుకు అక్కడకు వెళ్లారు. దాంతో ఒక్కసారిగా గుడేటి నరసింహ, గుడేటి యాదయ్య వారసులైన గులేటి బాలరాజు, శ్రీశైలం, యాదయ్య, లింగస్వామి, ప్రసాద్, పద్మ, అర్చన, దేవకమ్మ, పారిజాతలు కలిసి ఒక్కసారిగా గుడేటి బాలరాజుపై గొడ్డళ్ళు, కొడవళ్ళతో విరుచుకుపడ్డారు. విచక్షణ రహితంగా నరికి దాడి చేయగా బాలరాజు అక్కడికక్కడే తీవ్ర గాయాలతో మృతిచెందాడు. బాలరాజుపై జరుగుతున్న దాడిని అడ్డుకోబోయిన బాలరాజు తమ్ముని భార్య మంజులకు తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘర్షణలో గాయాల పాలైన వారు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామస్థుల నుండి వివరాలు సేకరించమని, పరస్పరం ఫిర్యాదులతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు.

# జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ముందస్తు అరెస్ట్



**నేరేడుచర్ల ఆగస్టు31 నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం రాహుల్ గాంధీ గారు, మోడీ గారి తల్లి పట్ల చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను ఖండిస్తూ, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుఎన్. రామచందర్ రావు పిలుపు మేరకు, సూర్యాపేట జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడానికి బయలుదేరిన బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డిని వారి స్వగృహం నందు కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయించడం తీవ్రంగా ఖండించదగినది, సిగ్గుచేటు చర్య అని ఆమె ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ:ప్రధానమంత్రి కుటుంబాన్ని, వారి మాతృ మూర్తిని అవమానించే విధంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడం భారతీయ సంస్కృతికి విరుద్ధమని అన్నారు.దేశ ప్రజల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించే విదానాన్ని రాహుల్ గాంధీ మార్చుకోవాలని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణచివేసే విధంగా కార్యకర్తలపై అణిచివేత చర్యలకు దిగడం దౌర్జన్యమన్నారు.నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగబద్ధ హక్కు, దానిని అడ్డుకోవడం ప్రజాస్వామ్య వ్యతిరేకమని, ప్రజలు రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. అదేవిదంగా రాహుల్ గాంధీ, అలాగే కాంగ్రెస్ పార్టీ వెంటనే మహిళలకు, ముఖ్యంగా దేశ ప్రధాని కుటుంబానికి అవమానం చేసినందుకు క్షమాపణ చెప్పాలని బలంగా డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో సూర్యాపేటలో నిరసనకు బయలుదేరిన నేరేడుచర్ల మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, పాలకవీడు మండల అధ్యక్షుడు నరినాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు తాలూరి రమేష్, తాళ్ల నరేందర్ రెడ్డి, నేరేడుచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య తదితరులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.

# విశ్రాంత జీవితం ప్రజాసేవకు అంకితం కావాలి

◆ ప్రధానోపాధ్యయుడిగా వెంకన్న యాదవ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవంలో వక్తలు





**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 31:-** వెంకన్న యాదవ్ ప్రధానోపాధ్యాయుడిగా విరమణ అనంతరం ప్రజాసేవకు అంకితం చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం మిర్యాలగూడలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ లో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్న యాదవ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, నోముల భగత్, గొర్రెలు మేకల పెంపకందారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజులు మాట్లాడుతూ 29 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది వారి ఉన్నతి కోసం కృషిచేసిన వెంకన్న యాదవ్ ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తూ సమాజంలో ఉన్న అసమానతలు తొలగించడానికి పీడిత ప్రజల పక్షాన పోరాడుతూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, యాదవ ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య మిర్యాలగూడ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కె.శ్రీనివాస్ యాదవ్, గంగుల బిక్షం, పిఆర్టియు త్రిపురారం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిపాటి సత్యనారాయణ, కె.రామనరసయ్య, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్, జిల్లా యాదవ సంఘం సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, మండల విద్యాధికారులు రవినాయక్, లక్ష్మణ్ నాయక్, బాలాజీ, బాలు, వెంకన్న, వరలక్ష్మి, యాదవ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొబ్బల గోపాలకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చీర పంకజ్ యాదవ్ ,జవాజి వెంకటేశం, పిసిసి రాష్ట్ర కార్యదర్శి పగిడి రామలింగయ్య, బిసి జెఎసి నాయకులు మారం శ్రీనివాస్, గిరిజన ఉద్యోగుల సంఘం మాలోతు దశరథ, కృష్ణ కాంత్ ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, సైదిరెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు రాష్ట్ర బాధ్యులు సోమనబోయిన సుధాకర్ బి సి టి యు జిల్లా అధ్యక్షులు పొదిలి బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్, మండలి రవికుమార్, డి.వెంకటేశ్వర్లు, మెండె వెంకట్, చల్లా రవికుమార్, విష్ణు కుమార్, మందుల అశోక్ కుమార్, ధీరావత్ కిషోర్ నాయక్ కట్టెబోయిన సైదులు, నడ్డి బాలరాజు, మన్నెం వెంకటేశ్వర్లు, బెల్లి నాగరాజు, జంగాలక్షణ్, ఉస్మాన్, శ్రీను, నరేందర్, వెంకట్, జానపాటి బాలయ్య పాల్గొన్నారు.

## భూ ఆక్రమణదారుల నుండి రక్షణ కల్పించాలని,వారిపై

# చర్యలు తీసుకుని న్యాయం చేయాలి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 31:-** తమ భూమిని ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని, రక్షణ కల్పించాలని రెవిన్యూ, పోలీసు అధికారులను పట్టాదారులు హాజీ, మోబిన్, రహీం, జబ్బర్, సత్తార్, రఫీ, కలీం, మతిన్, మూవీస్ ముజ్జులు కోరారు. ఆదివారం స్థానిక కరీం ఫంక్షన్ హాలులో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మా తండ్రి అబ్దుల్ మజీద్, బాబాయ్ మహ్మద్ హుస్సేన్ పేరు మీద 741 సర్వే నెంబర్లు రెడ్డి కాలనీ భాగ్యలక్ష్మి రైస్ మిల్లు వెనకాల 1978లో ఆ రెవెన్యూ రికార్డు ప్రకారం 2 ఎకరాల 13 గుంటలు ఉండగా అట్టి భూమిని మేము పాలేటి నాగభూషణ్ అమ్మ 2 ఎకరాల 19 గుంటలు మా తండ్రి మజీద్, మా బాబాయి హుస్సేన్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారన్నారు. 1995లో ఇట్టి భూమి ప్లాట్లు చేసి అమ్మమన్నారు. కొద్ది భూమి మాత్రం రైస్ మిల్ సంబంధించిన బూడిద నీళ్లతో ఉండడం వల్ల అట్టి భూమిని మా తల్లిదండ్రులు ?? అమ్మకుండా వదిలేశరన్నారు. ఆ భూమిని కొంతమంది దళారులు సలీం కాంగ్రెస్ నాయకుడు సలీం బ్రదర్స్ రహీం వారి చుట్టాలు రిజ్వాన్ విక్రమ్ అనే వాళ్ళు ఆక్రమించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు కోర్టులో నడుస్తున్న సంగతి తెలిసిన కూడా కాంగ్రెస్ నాయకుడు అధికార పార్టీ సలీం అతని సోదరులు చుట్టాలు 50 మంది కిరాయి గుండాలు కొంతమందిని వ్యక్తులను తీసుకొచ్చి కోర్టులో కేసు నడుస్తున్నాయని చెప్పిన వినకుండా ఫినిసింగ్ వేసే ప్రయత్నం చేస్తుండగా భూమి మీద మేము అడ్డుకోగా మీ మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతాము మాకు ఎంపీ రఘువీర్ రెడ్డి గారి సపోర్ట్ ఉన్నాయని మిమ్మల్ని కేసులు పెడతామని బెదిరించగా మేము అదే రోజు మళ్ళీ స్టేషన్లో ఫిర్యాదు అయినాము అయినా కూడా అధికారులు మాకు పట్టించుకోలేదు వారు అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు మేము అడ్డుకుంటుంటే అక్రమ కేసులు పెట్టి మమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి చూస్తున్నారు

# ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక చేయూత

**మానవత్వం చాటుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఐలి మారుతి**






**భూపాలపల్లి,ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాంబుల గడ్డ (సిఆర్ నగర్) కు చెందిన మనుపటి రాజు కొన్ని సంవత్సరాల నుండి ఆటోను నడుపు కుంటూ భార్య పిల్లల్ని పోషించు కుంటు జీవనం సాగిస్తున్నాడు.రాజుకు సొంత ఇల్లు లేక పోవడం తో కిరాయి ఇంటి లోనే ఉంటున్నాడు.ఇటీవల కురిసిన వర్షానికి భూపాలపల్లి అంబేద్కర్ చౌరస్తా లోని ప్రయాణికులకు నీడగా ఉండే వేపచెట్టు అకస్మాత్తుగా రాజు ఆటో మీద పడిపోవడంతో రాజు ప్రాణాపాయ స్థితుల నుండి బయటపడ్డాడు. ఆటో మాత్రం చాలా డ్యామేజ్ అయింది.రాజు నిరుపేద పరిస్థితి వల్ల ఆటో కు ఇన్సూరెన్స్ కూడా కట్టలేక పోయాడు.ఆటో మీదనే ఆధారపడి జీవిస్తున్న వారి నిరుపేద కుటుంబం రోడ్డున పడాల్సిన వచ్చింది.వారి ఇల్లు గడవడం కష్టంగా మారడంతో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారికి విషయం తెలియజేయడంతో వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆదివారం రోజున వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి నేను ఉన్నాను అనే మనోధైర్యం కల్పించి వారికి నిత్యవసర సరుకులు, 25 కిలోల బియ్యం బస్తా,అలాగే వారి ఆటో రిపేర్ చేయించు కోవడానికి ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అండగా నిలిచాడు.

# పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలి

**భూపాలపల్లి జిల్లా సిపిఐ ఎంఎల్ కార్యదర్శి మారపల్లి మల్లేష్**



**భూపాలపల్లి,ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం లోని సోమనపల్లి గ్రామంలో ఆదివారం రోజున సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ పర్యటించి గొర్రెల కాపురులను,యాదవుల ను కలిసి పశువుల వివరాలను అడిగి తెలుసు కున్నాడు.యాదవులు మాట్లాడుతూ ప్రతీ వర్షాకాల సీజన్లో గొర్లకు,మేకలకు,పశువులకు నట్టల నివారణ మందులు,సొల్లు రోగం,కుంటుడు రోగం కొరకు ప్రభుత్వ పశువుల ఆసుపత్రికి వెళితే మందులు ఇచ్చేది కాని ఇప్పుడు ఇవ్వడం లేదని, గ్రామాల్లో కూడా పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నిమొవిట్ ఇంజక్షన్ పశువుల కాళ్ళ నొప్పులకు పని చేస్తుందని కాని ఇప్పుడు ఆ ఇంజక్షన్ రావడం లేదని పేర్కొన్నారు.ప్రభుత్వ పశువుల ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, హాస్పిటల్ కు పశు వుల యజమానులు వెళితే ప్రైవేట్ మెడికల్ షాప్ లకు రాస్తున్నారని వారి ఆవేదనను వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి,ప్రభుత్వ పశు వుల ఆసుపత్రిలో మందులో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.లేకపోతే పశువుల యజమాను లతో కలిసి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నాడు.ఈ కార్యక్రమంలో సిక్కుల సదయ్య,రవీందర్,రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపం వద్ద భక్తి శ్రద్ధలతో భజన సంకీర్తనలు



**కాటారం,ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో రెడ్డి గాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ఆదివారం రోజున భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, స్వామి వారికి పలు రకాల వంటకాలతో నైవేద్యం సమర్పించారు.అనంతరం మండపం వద్ద 24 గంటల భజన సంకీర్తనలు (ఎఖాహం) భజన బృందాల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో భక్తి పాటలు పాడుతూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదివారం ఉదయం నుండి సోమవారం ఉదయం వరకు 24 గంటలు ఏకధాటిగా భక్తి పాటలు పాడుతూ భక్తిని చాటుకున్నారు.గణపతి నవరాత్రుల సందర్భంగా ఈ మండపం వద్ద ప్రతిరోజూ రోజుకొక కార్యక్రమం నిర్వహించ బడునని నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.అనంతరం వచ్చిన భక్తులకు పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,రెడ్డి గాండ్ల సంఘం సభ్యులు, వ్యాపారస్తులు,అధిక సంఖ్యలో మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంటలకు భరోసా..



**పెద్దపల్లి-నవభూమి:-** జిల్లాకు వరప్రదాయిని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వస్తుండడంతో జలకళను సంతరించుకున్నాయి. ఇప్పటికే వేసిన వానాకాలం పంటలతో పాటు యాసం గి సీజన్‌లో పంటలు వేసేందుకు సాగు నీటికి ఢోకా లేదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో ఎస్సారెస్పీ ఎగువ ప్రాంతంలో వర్షాలు కురియడం ఆలస్యం కావడంతో ప్రాజెక్టు నిండుతుందా లేదా అని రైతులు ఆందోళనకు గురయ్యారు. ఒక్కో బొట్టు, ఒక్కో బొట్టు చేరుతుండడంతో ఒకింత రైతుల్లో ఆశలు చిగు రించాయి. ప్రాజెక్టు 45 టీఎంసీలకు చేరుకోవడంతోనే ప్రభుత్వం ముందుచూపుతో ఆగస్టు 7వ తేదీ నుంచి ఆయకట్టు భూములకు సాగు నీటిని విడుదల చేసింది. గత వారం రోజుల నుంచి ప్రాజెక్టు క్యాచ్‌మెంట్ ఏరి యాలో భారీ వర్షాలు కురవడంతో పాటు మహా రాష్ట్రలోని బాలెగావ్, విష్ణుపురి ప్రాజెక్టులు నిండడంతో అదనంగా వచ్చే నీటిని గేట్ల ద్వారా వదిలి పెట్టడంతో భారీగా ప్రవాహం పెరిగింది. వారం రోజుల నుంచి ఎస్సారెస్పీ నుంచి ఆయకట్టు భూములకు సాగు నీటిని విడుదల చేస్తుండడంతోపాటు వరద కాలువ ద్వారా మిడ్ మానేరుకు నీటిని తరలిస్తున్నది. అదనపు నీటిని గోదావరిలోకి వదిలి పెడుతున్నది. శనివారం సాయం త్రం వరకు ఎస్సారెస్పీకి 4,50,000 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా 39 గేట్ల ద్వారా 5 లక్షల క్యూసెక్కుల నీటిని వదిలి పెడుతున్నారు. 80.5 టీఎంసీలకుగాను ప్రస్తుతం 58.357 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో నీటి పారుదల శాఖాధి కారులు ముందు జాగ్రత్తగా, బ్యారేజీకి 22 టీఎంసీల కుషన్‌తో దిగువకు నీటిని వదిలిపెడతున్నారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత నీటిని నిల్వ చేయను న్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి 7,60,652 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా, 37 గేట్ల ద్వారా 7,35,538 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలి పెడుతున్నారు.

## శ్రీనివాస కాలనీలో ఘనంగా అన్న ప్రసాద వితరణ



**జనగామ నవభూమి ప్రతినిధి:** జిల్లాలోని లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామ శివారు శ్రీనివాస్ నగర్ కాలనీలో ఆదివారం గణేష్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం గణేష్ పూజ,అర్చన కార్యక్రమాన్నికాలనీ వాసులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరంమధ్యాహ్నం అన్నప్రసాదాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు చెట్టిపల్లి నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాశం శ్రీనివాస్, కోశాధికారి గట్టు వెంకట శేషగిరి కాలనీపెద్దలు మహిళలు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణేష్ అన్న ప్రసాద కార్యక్రమంలోమాజీ ఆర్మీఅధికారిమహమ్మద్ యూసఫ్ వంటలతో ప్రత్యేకఆకర్షణగా నిలిచారు.అయన సేవలనుకాలనీ వాసులు కొనియాడారు.

## గణేష్ నగర్ గణేశుని వద్ద మహా అన్నదానం



**కాటారం,ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం చింతకాని క్రాస్‌లోని గణేష్ నగర్ లో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని అభిషేకాలు,అర్చనలు,కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజ అనంతరం పూజారి మాడుగుల నాగరాజు శర్మ వచ్చిన భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.మహిళలు కోలాటాలతో,నృత్యాల తో,భక్తి పాటలు పాడుతూ భక్తిని చాటుకున్నారు. అనంతరం దాతల సహకారాలతో గణపతి నవరాత్రి ఉత్సవాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేశారు.సుమారుగా వెయ్యి మందికి అన్న ప్రసాద వితరణ చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,గణేష్ నగర్ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.ప్రతిరోజూ ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేసారు. అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## నేడు విద్యా వ్యవస్థకు నిరసనగా బిజెపి పార్టీ ధర్నా



**మహాముత్తారం ఆగస్టు31 నవభూమి:** మహాముత్తారం మండలంలో నేడు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో విద్య వ్యవస్థ కుంటుపడినందున నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్, మండల నాయకులు లింగమల్ల సదవలి రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాముత్తారం మండలంలో స్వంత బీసీ భవనం లేక పాతపడ్డ అద్దె భవనంలో ఇబ్బంది పడుతున్నారని, అదేవిధంగా దొబ్బలపాడు మోడల్ స్కూల్ లో బాలికల వసతి భవనం లేక ఆర్టీసీ బస్సులలో రాకపోకలు చేస్తూ విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు. కొన్ని గ్రామాలలో బస్సులు రాకపోకలు లేక ఆటోలలో నెలకు 800 నుండి 1000 రూపాయలు వెచ్చించి స్కూల్ కి వస్తున్నారన్నారు. మోడల్ స్కూల్లో చిన్న గుడిసెలో వంటలు చేస్తున్నారు. ఇలాంటి ఇబ్బంది మధ్య విద్యార్థులు చదువు కొనసాగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమస్యల పైన మహాముత్తారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మహాముత్తారం మండలం కేంద్రంలో నేడు ఉదయం 9 గంటలకు ధర్నా కార్యక్రమం ఉంటుందని పార్టీ కార్యకర్తలు, యువకులు, మహిళలు, విద్యావేత్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 31:**జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాల్లో,పెద్దమడూర్,ధర్మగడ్డ,సింగరాజుపల్లి కామారెడ్డి గూడెం, దేవరుప్పుల గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...ఆ గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి నరసింహ, ఆకవరం రవీందర్ రెడ్డి పాండు కృష్ణ బోనగిరి యాకస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనాలకు డీజే పర్మిషన్ లేదు:ఎస్సై మాధవరెడ్డి

### కల్వకుర్తి పోలీసుల సూచనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం



**కల్వకుర్తి,ఆగస్టు 31,నవభూమిన్యూస్:-** కల్వకుర్తి పట్టణ,మండల వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలుజరుపుకుంటున్నటువంటి భక్తులకు కల్వకుర్తి పోలీసులు హెచ్చరించారు.కల్వకుర్తి మండలం లో గణేష్ నిమజ్జనం చేసే భక్తులు ఎవరికి కూడా పోలీసు వారు డీజే పర్మిషన్ ఇవ్వడం లేదు,సిట్టింగ్ డీజేలు,సింగల్ పిన్ డీజే లు మొదలుకున్న వాటికి కూడా ఎలాంటి పర్మిషన్ ఇవ్వటం లేదని తెలిపారు.ఒకవేళ ఎవరైనా డీజే కు అడ్వాన్స్ ఇచ్చినట్లయితే నష్టపోతారు కాబట్టి వాపస్ తీసుకోవాలని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.ఎవరు కూడా చివరి రోజు నిమజ్జనం కు డీజేలు పర్మిషన్ వస్తది అని పోలీసు వారికి ఎవరితోనైనా ఇన్ఫ్లుయెన్స్ ఉపయోగిస్తామని అసత్య ప్రచారాలు నమ్మవద్దని పేర్కొన్నారు.నవరాత్రులు,నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలియజేస్తూ,కల్వకుర్తి పోలీసుల సూచనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్య తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.

## పట్నం రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులుగా బానుచందర్ గౌడ్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా వై భానుచందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. 37 మంది రేషన్ డీలర్లు ఈ సమావేశానికి హాజరు కాగా మూడవసారి అధ్యక్షునిగా వై భానుచందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ కమిటీ గౌరవ సలహాదారులుగా ఏనుగు రామ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అజీమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జంగమ్మ శంకర్, ఉపాధ్యక్షురాలుగా సునీత, కోశాధికారిగా జి మాధవి వెంకటరెడ్డి, కార్యదర్శిగా కె జ్యోతియాదయ్య తో పాటు పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తనను మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులకు వై భానుచందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మాల్‌లో ఘనంగా ముద్దం గణేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 (నవభూమి ప్రతినిధి):** యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ముద్దం గణేష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం రోజు ఘనంగా జరిగాయి. దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అనుచరులు చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు కొప్పోల్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణేష్ గౌడ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మిత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి చైర్మన్ పల్లపు విజయ్, బీఆర్ఎస్ నాయకులు చిన్నోళ్ళ చిన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నాల వేణు కుమార్, సికిల మెట్ల కిరణ్ కుమార్, ముద్దం నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు బారిన బడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనువిప్పు

**నేరేడుచర్ల ఆగస్టు31 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో గంజాయి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా మత్తు బారిన బడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం తనవంతు కృషి చేస్తున్న సూర్యపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ జాతరలు ఉత్సవాలు వారాంత సంతలలో మరియు రద్దీగా ఉన్న ప్రాంతాల్లో సెలవు రోజులలో ఖాళీ సమయంలో మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు, ధూమపానం మద్యపానంఆరోగ్యానికి హానికరం నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతిలో మైక్ పట్టుకొని ఫ్లెక్సీతో విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ఒన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మోతిరాం బదిలీ

**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 31:-** మిర్యాలగూడ ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్. మోతిరాం హైదరాబాద్ ఐజి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నల్లగొండ సీసీఎస్‌లో పని చేస్తున్న ఇన్స్పెక్టర్ నాగభూషణం రానున్నారు. నాగభూషణం సోమవారం బాధ్యతలు చేపట్టనున్నారని తెలిసింది.

## 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీ ఆమోదం పట్ల బిసి జేఏసీ హర్షం



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 31:-**బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు పరుస్తూ అసెంబ్లీ తీర్మానం చేయడం పట్ల బిసి జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక బీసీ భవన్ లో జరిగిన సమావేశంలో బీసీ జేఏసీ కో కన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్ లు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో బీసీల రిజర్వేషన్ పెంపు చారిత్రాత్మకమైనదన్నారు. దేశ, రాష్ట్ర జనాభాలో 60శాతం వున్న బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు పర్చే విషయంలో ఇప్పటి వరకు నాన్చుడు ధోరణితో వ్యవరించారని చెప్పారు. అసెంబ్లీ తీర్మానం చేసిన బిల్లును వెంటనే గవర్నర్ ఆమోదించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాలని కోరారు. ఒకవేళ గవర్నర్ బీసీల 42శాతం బిల్లును ఆమోదించకపోతే తెలంగాణా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ 42 అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఈశ్వరాచారి, పెరిక వెంకటేశ్వర్లు, దశరథ్ నాయక్, పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ఇబ్బందులు కనిపించడం లేదా?



**ఇల్లంతకుంట, నవభూమి:-** రైతులు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రశ్నించారు. మండలంలోని దాచారం గ్రామంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. రైతులు యూరియా కోసం కొనుగోలు కేంద్రాల వద్ద క్యూ కడుతుంటే ప్రతిపక్షాల కుట్ర అని పేర్కొంటు రైతులను ప్రభుత్వం అవమానిస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఏనాడు రైతులు యూరియా కోసం ఇబ్బంది పడలేదన్నారు. సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి చేతకానితనం వల్లనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందన్నారు. బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు పరిపాలన చేతకావడం లేదన్నారు. భారీవర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే కనీసం పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూరియా కొరత తీర్చాలని లేనట్లయితే రైతుల పక్షాన ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. తొలుత బోటిమీదిపల్లె, దాచారం గ్రామాలలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు కేవీఎన్‌రెడ్డి, మీసరగండ్ల అనీల్‌కుమార్, బాలకిషన్, సంజీవరెడ్డి, కుడుముల నాగరాజు, భాస్కర్, బర్ల తిరుపతి, పర్శరాం, గౌరవేని సుమన్, దేవయ్య పాల్గొన్నారు.

## 18 అడుగులు పెరిగిన మొక్క జొన్న మొక్క

**నాగర్ కర్నూలు, నవభూమి:-** సాధారణంగా మొక్క జొన్న మొక్క అయిదారడుగులు మాత్రమే పెరుగుతుంది. కానీ ఈ జొన్న మొక్క మాత్రం 18 అడుగులు ఎత్తు పెరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లోని చుక్కాయిపల్లి కాలనీలో రిటైర్డ్ టీచర్ రాజేందర్ ఇంటి ఆవరణలో ఈ మొక్క జొన్న మొక్క పెరిగింది. ఆయన ఇంటి ఆవరణలో రెండు నెలల క్రితం మొక్క జొన్నలను చెరిగారు. ఆ సమయంలో మొక్క జొన్న గింజలు కింద పడి.. ఇలా మొక్క జొన్న మొక్క మొలకెత్తిందని తెలిపారు. మామూలుగా పంట పొలాలలో ఇంత పెద్దగా మొక్క జొన్న మొక్క పెరగడం చూడలేదని చెప్పారు.ఇప్పటికే ఈ మొక్క 18 అడుగులు పెరిగిందని.. ఇది ఇంకా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ మొక్క జొన్న మొక్క 18 అడుగులు పెరగడంపై కొల్లాపూర్ వ్యవసాయ అధికారి హుస్సేనయ్య స్పందించారు. సారవంతమైన మట్టితో పాటు ఈ మొక్క ఒంటరిగా ఉండడం కూడా ఒక కారణమని తెలిపారు. అంతేకాకుండా.. భూమిలోని పోషకాలు పుష్కలంగా తీసుకోవడంతో ఇంతలా పెరిగిందన్నారు. ఈ మొక్క మరింత పెరగవచ్చునని ఆయన తెలిపారు.



## పాత పెన్షన్ సాధనకై తరలిరండి





**మహాముత్తారం ఆగస్టు31 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ ఉద్యోగ,ఉపాధ్యాయ,గెజిటెడ్ అధికారులు,కార్మిక,పెన్షనర్ల సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి అనేకమంది తల్లి రావాలని మహాముత్తారం డిటిఎఫ్ మండల అధ్యక్షుడు జాటోత్ రాంసింగ్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యాచరణ సమితి, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో 2004 సీపీఎస్ ను దుర్మార్గంగా అమలు చేస్తున్న రోజు నుండి నేటి వరకు 20 సంవత్సరాలుగా దాని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అనేక నిరసన కార్యక్రమాలు, ఉద్యమాలు జరుగుతున్నప్పటికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తదుపరి తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల పోరాటాల మేరకు 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో ద్వారా సిపిఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చినందున తెలంగాణ ఉద్యోగ,ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నాము.అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారు. తెలంగాణలో కూడా పాత పెన్షన్ విధానం పునరుద్ధరించ పడుతుందని ఆశిస్తున్నాము. అందుకే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి కట్టుబడి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి అని కోరుతూ 206 సంఘాల ఆధ్వర్యంలో " సిపిఎస్ /యుపిఎస్ వద్దు పాత పెన్షన్ ముద్దు" అని నినదీస్తూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినాన్ని పాటిస్తూ జరగబోయే పాత పెన్షన్ సాధన పోరాట నిరసన కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు అందరూ జిల్లా కేంద్రము లోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ నుండి ర్యాలీగా కలెక్టరేట్ కార్యాలయం ముందు వరకు ప్రదర్శనలు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

## ప్రధాని మోడీకి రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

### బిజెపి నేతల డిమాండ్




**కల్వకుర్తి,ఆగస్టు 31,నవభూమిన్యూస్:-**భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి కీ"శే "లు హీరా బెన్ బీహార్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర్యాలీలో దుర్భాషలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి రాహుల్ గాంధీ నరేంద్ర మోడీ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ,బిజెపి నాయకులు పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్,నరెడ్ల శేఖర్ రెడ్డి,పాలకూర్ల రవి గౌడ్,చందు ముదిరాజ్,పానుగంటి శివ కుమార్, తగుల వెంకటేష్ యాదవ్, కిరణ్ కుమార్ యాదవ్,వాకిటి శ్రీకాంత్,లక్ష్మీ నరసింహతదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి ఠాగూర్ బాలాజీ సింగ్ 25వేల విరాళం



**చారకొండ,ఆగస్టు 31,నవభూమిన్యూస్:-**చారకొండ మండలం జేపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయపునర్నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్టఅభివృద్ధికి రాష్ట్ర పొల్యూషన్ బోర్డుసభ్యులు,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్25వేల విరాళం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**కల్వకుర్తి,ఆగస్టు 29,నవభూమిన్యూస్,** నియోజకవర్గం,కల్వకుర్తి మండలంలోని జిల్లెళ్ళ గ్రామానికి చెందిననాప రాములమ్మ,చిక్కుండ పద్మఅనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని జిల్లెళ్ళ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %ు% మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ ఉప పీ. పండు గౌడ్,మాజీ వార్డ్ మెంబర్ సి. ఆంజనేయులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రమేష్,స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ జి.ఆనంద్,నరేష్, విష్ణు,మల్లయ్య, వెంకటయ్య,సి.ఆంజనేయులు, యాదయ్య, ఈదమయ్య,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

